

# మార్పు యొక్క బీజాలు

ఇండియా కొరకు విద్య యొక్క స్థితి నివేదిక, 2023

## వాతావరణ మార్పును ప్రస్తావించడానికి గాను విద్య

సారాంశము

**యునెస్కో విద్యా రంగము**
విద్య అనేది యునెస్కో యొక్క అత్యంత ప్రాధాన్యమైన అంశము, ఎందుకంటే, అది ప్రాథమికమైన మానవ హక్కు మరియు శాంతిని నెలకొల్పి మరియు సుస్థిర అభివృద్ధిని ముందుకు నడపడానికి పునాది. యునెస్కో అనేది విద్య కొరకు ఐక్యరాజ్య సమితి యొక్క ప్రత్యేకితమైన ఏజెన్సీ మరియు విద్యలో ప్రాపంచిక మరియు ప్రాంతీయ నాయకత్వాన్ని అందిస్తుంది, జాతీయ విద్యా వ్యవస్థలను బలోపేతం చేస్తుంది మరియు లింగ సమానత్వం మరియు ఆఫ్రికాపై దృష్టి సారిస్తూ విద్య ద్వారా సమకాలీన ప్రాపంచిక సమస్యలకు స్పందిస్తుంది.

**ప్రపంచ సార్వత్రిక విద్య 2030 ఎజెండా**
విద్య కొరకు ఐక్యరాజ్య సమితి యొక్క ప్రత్యేకితమైన ఏజెన్సీగా, 2030 నాటికి 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రాపంచిక ఉద్యమంలో భాగమైన - ఎడ్యుకేషన్ 2030 ఎజెండాకు నాయకత్వం వహించి సమన్వయం చేసుకోవడానికి యునెస్కో కు అర్హత కల్పించబడింది. ఈ లక్ష్యాలు అన్నింటినీ సాధించడానికి ఆవశ్యకమైనటువంటి విద్య, తాను స్వంతంగా అంకితమైనట్టి లక్ష్యం 4 ని కలిగి ఉంది, అది అందరికీ చేకూర్పుతో కూడిన మరియు సమాన నాణ్యమైన విద్య అందేలా మరియు జీవితకాలమంతా అభ్యసనావకాశాలను ప్రోత్సహించేలా చూసుకునే లక్ష్యాన్ని కలిగి ఉంది. కార్యాచరణ కొరకు ఎడ్యుకేషన్ 2030 ఫ్రేమ్వర్క్ ఈ ప్రతిష్టాత్మకమైన ప్రణాళికను అమలు చేయడానికి తగిన మార్గదర్శనాన్ని అందిస్తుంది.

**మార్పు యొక్క బీజాలు**
**వాతావరణ మార్పును ప్రస్తావించడానికి గాను విద్య**
ఇండియా కొరకు విద్య యొక్క స్థితి నివేదిక, 2023
**సారాంశము**


ఐకరాజ్య సమితి యొక్క విద్యావిషయక, శాస్త్రీయ మరియు సాంస్కృతిక సంస్థచే 2023 లో ప్రచురించబడింది.
7, ప్లేస్ డీ ఫాంటెనోయ్, 75352 ప్యారిస్ 07 ఎస్పి, ఫ్రాన్స్

మరియు

బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, నేపాల్, మాల్దీవులు, మరియు శ్రీలంక కొరకు యునెస్కో న్యూ ఢిల్లీ ప్రాంతీయ కార్యాలయము
1, శాన్ మార్టిన్ మార్గ్, చాణక్యపురి
న్యూ ఢిల్లీ, 110 021, ఇండియా
టెలిఫోన్: +91-11-2611 1873/5 & 2611 1867/9
E: newdelhi@unesco.org
W: https://www.unesco.org/en/fieldoffice/newdelhi



© యునెస్కో , 2023



**చయితలు**
• కార్తికేయ వి. సారాభాయ్
డైరెక్టర్, సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్

• డా. శ్వేతా ఆర్. పురోహిత్
ప్రోగ్రామ్ డైరెక్టర్ (వాతావరణ మార్పు) సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్



**సాంకేతిక మద్దతు మరియు సమన్వయ సహకారం**
• జోయ్స్ పోయన్
ప్రోగ్రామ్ స్పెషలిస్ట్ మరియు చీఫ్ ఆఫ్ ఎడ్యుకేషన్

• అభినవ్ కుమార్
కార్యక్రమ సమన్వయకర్త
యునెస్కో న్యూ ఢిల్లీ



ఈ ప్రచురణ, ఆట్రిబ్యూషన్-షేర్ అలైక్ 3.0 IGO (CC-BY-SA 3.0 IGO) లైసెన్స్ (http://creativecommons.org/licenses/by-sa/3.0/igo/) క్రింద బహిరంగ ప్రాప్యతలో అందుబాటులో ఉంది. ఈ ప్రచురణ యొక్క విషయమును ఉపయోగించుకోవడం ద్వారా, వాడుకదారులు యునెస్కో బహిరంగ ప్రాప్యత రిపోజిటరీ వాడకము యొక్క షరతులకు కట్టుబడి ఉండేందుకు అంగీకరిస్తున్నారు (https://www.unesco.org/en/open-access/cc-sa).



Original title: Seeds of Change: State of the Education Report for India 2023; education to address climate change; Summary.

ఐకరాజ్య సమితి యొక్క విద్యావిషయక, శాస్త్రీయ మరియు సాంస్కృతిక సంస్థ మరియు యునెస్కో న్యూ ఢిల్లీ ప్రాంతీయ కార్యాలయం వారిచే 2023 లో ప్రచురించబడింది.



నియమించబడిన హోదాలు మరియు ఈ ప్రచురణ అంతటా పఠనాసామగ్రి యొక్క సమర్పణ, ఏదైనా దేశం, ప్రాదేశికం, నగరం లేదా ప్రాంతము లేదా వాటి అధికారుల యొక్క చట్టబద్ధ స్థితికి, లేదా వారి సరిహద్దులు లేదా హద్దులకు సంబంధించి, యునెస్కో పక్షంగా ఏది ఏమైనా ఏదైనా అభిప్రాయం యొక్క వ్యక్తీకరణగా భావించబడదు.

ఈ ప్రచురణలో వ్యక్తీకరించబడిన ఆలోచనలు మరియు అభిప్రాయాలు ఆయా రచయితలవే; అవి తప్పనిసరిగా యునెస్కో కి చెందినవై ఉండనవసరం లేదు మరియు సంస్థకు ఆ నిబద్ధత ఉండదు.



**గ్రాఫిక్ డిజైన్, కవర్ డిజైన్ మరియు ఎడిటింగ్**
ఫైర్ఫ్లై కమ్యూనికేషన్స్, న్యూ ఢిల్లీ
E: ayesha@fireflycommunications.in

**ఫోటోగ్రాఫులు**
©యునెస్కో / నునాట్ డిజైన్స్
ఈ ప్రచురణలో కనిపిస్తున్న ఫోటోలలో ఉన్న వ్యక్తులు అందరి నుండి సమాచార సమ్మతిని పొందడం జరిగింది.

**ముందరి కవర్ ఫోటో**
ఒక ప్రకృతి నడకలో పర్యావరణాన్ని ప్రేమించి, గౌరవించమని బోధించబడుతున్న ప్రీ-స్కూల్ విద్యార్థులు. ప్లానెట్ డిస్కవరీ సెంటర్, సిఈఈ, గుజరాత్.

ఈ నివేదిక డౌన్లోడ్ కోసం ఇక్కడ అందుబాటులో ఉంది:
https://en.unesco.org/fieldoffice/newdelhi

నివేదిక యొక్క ప్రతుల కొరకు, దయచేసి సంప్రదించండి:
ఇషా విగ్: i.vig@unesco.org
రేఖా బేరి: r.beri@unesco.org

మార్పు యొక్క

# బీజాలు

ఇండియా కొరకు విద్య
యొక్క స్థితి నివేదిక, 2023

## వాతావరణ మార్పును ప్రస్తావించడానికి గాను విద్య

సారాంశము

unesco

# కార్యనిర్వాహక సారాంశము

చదువు ద్వారా వాతావరణ మార్పును సమర్థవంతంగా ప్రస్తావించడానికి గాను, విద్యా విధానాలలో ప్రాథమికమైన మార్పు ఎంతో కీలకమైనది. ఇటీవలి వరకూ, పాఠశాల విద్య సాంప్రదాయక పాఠ్యాంశాలకు ప్రాధాన్యతను ఇచ్చింది, అయితే బడి పాఠ్యప్రణాళిక లోనికి వాతావరణ మార్పు విద్య యొక్క ప్రాథమికమైన అంశాలను సమీకృతపరచవలసిన అగత్య అవసరానికి అంగీకారం మరియు స్వీకారం ఇప్పుడు నానాటికీ పెరుగుతూ ఉంది.

భారతదేశంలో, జాతీయ విద్యా విధానము (ఎన్.ఇ.పి) 2020, పాఠశాల విద్య కొరకు 2023 జాతీయ పాఠ్యాంశ ప్రణాళికా చట్రము (NCFSE), బడి పాఠ్యప్రణాళిక లోనికి వాతావరణ అవగాహన మరియు సుస్థిరత్వమును సమీకృతపరచాలని నొక్కి చెబుతోంది, వాతావరణ విద్యను అన్ని పాఠ్యాంశాలకూ అనుసంధానతలు కలిగియున్న ఒక బహుళశిక్షిత రంగముగా దేశం గుర్తించింది. అన్ని దశలలోనూ వాతావరణ మార్పు యొక్క సంబంధిత అంశాలను చేర్చుకోవడం అనేది అభ్యాసకులు మరియు యువతను పరిజ్ఞానం, నైపుణ్యాలు, సముచిత ప్రవర్తన మరియు చొరవతో సుసంపన్నం చేస్తుంది మరియు వాతావరణ పరిష్కారాలతో ముందుకు రావడంలో బాధ్యతాయుతమైన వాహకులుగా మార్చగలుగుతుంది.

విధాన నిర్ణయాలు, అవి ఎంత చక్కగా తీర్చిదిద్దబడినా సరే, వాటిని స్పష్టమైన చర్యలు మరియు సమర్థవంతమైన అమలు లోనికి తర్జుమా చేయవలసి ఉంటుంది. NEP 2020 మరియు NCFSE భారతదేశంలో వాతావరణ విద్య కొరకు ఒక గట్టి పునాదిని ఏర్పరచగా, వాటి విజయం అనేది దేశవ్యాప్తంగా పాఠశాలలు మరియు విద్యా సంస్థలకు దోహదపడేందుకై తీసుకున్న ఆచరణాత్మక చర్యలు మరియు నిర్మించిన భాగస్వామ్యాలపై అంతిమంగా ఆధారపడి ఉంటుంది.

# నివేదిక గురించి

ఈ నివేదిక రెండు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (SDGల) కూడలిపై దృష్టి సారిస్తుంది, అవి – నాణ్యమైన విద్య (SDG 4) మరియు వాతావరణ చర్య (SDG 13) – భారతదేశ సందర్భ పరిస్థితిలో, ప్రత్యేకించి టార్గెట్ 4.7 (సుస్థిర అభివృద్ధి కొరకు విద్య [ESD] మరియు ప్రాపంచిక పౌరసత్వ విద్య) మరియు టార్గెట్ 13.3 (వాతావరణ మార్పును ప్రస్తావించడానికి పరిజ్ఞానము మరియు సామర్థ్యాన్ని పెంపొందించుట).

భారతీయ విద్యా రంగములోని హక్కుదారులకు విధానాలు మరియు చొరవలను తెలియజేస్తూ, వ్యవస్థీకృత సమగ్రతను తీర్చిదిద్దుతూ, తరగతిగది సంభాషణలకు దిశానిర్దేశం చేస్తూ, మరియు వాతావరణ మార్పును ప్రస్తావించడానికై విద్యలో సామాజిక చర్య యొక్క స్ఫూర్తిని కలిగించే ఒక సమగ్రమైన సూచికా పత్రముగా వారు చదువుకోవడానికి పనికి వచ్చేలా ఈ నివేదిక రూపొందించబడింది. అదే సమయంలోనే, వాతావరణ మార్పు రంగంలో విధానాలు మరియు విధాన నిర్ణేతలు వాతావరణ మార్పును ప్రస్తావించడానికి మరియు అవసరమైన పరిజ్ఞానం, వైఖరులు, నైపుణ్యాలు మరియు మనోభావనతో వాతావరణ చర్యలకు స్ఫూర్తిని కలిగించడానికి విద్యను ఒక కీలకమైన సాధనముగా ప్రాధాన్యతీకరించవలసిన అవసరాన్ని కూడా ఈ నివేదిక గట్టిగా నొక్కి చెబుతుంది.

ఈ నివేదిక రెండు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (SDGల) కూడలిపై దృష్టి సారిస్తుంది, అవి – నాణ్యమైన విద్య (SDG 4) మరియు వాతావరణ చర్య (SDG 13) – భారతదేశ సందర్భ పరిస్థితిలో, ప్రత్యేకించి టార్గెట్ 4.7 (సుస్థిర అభివృద్ధి కొరకు విద్య [ESD] మరియు ప్రాపంచిక పౌరసత్వ విద్య) మరియు టార్గెట్ 13.3 (వాతావరణ మార్పును ప్రస్తావించడానికి పరిజ్ఞానము మరియు సామర్థ్యాన్ని పెంపొందించుట). చదువు ద్వారా వాతావరణ మార్పును ప్రస్తావించడానికి గాను విధానాలు, చొరవలు మరియు చర్యలను రూపొందించడం ద్వారా సుస్థిర అభివృద్ధి యొక్క ఈ రెండు మౌలికాంశాల అంతర అనుసంధానతలు ఎలా కలిసివచ్చి దోహదపడతాయో ఎత్తి చూపించాలని ఈ నివేదిక లక్ష్యంగా చేసుకుంది. నిరూపణ-ఆధారిత విశ్లేషణను ఉపయోగిస్తూ, తొలి పాఠశాల వయస్సు నుండి ఉన్నత విద్య వరకూ సంపూర్ణ వాతావరణ విద్యను వ్యవస్థీకృతంగా సమీకృతపరచడం ఎంత మేరకు వాతావరణ చర్యలను వృద్ధి చేసి వాతావరణ పరిష్కారాలను ఉత్పన్నం చేయగలుగుతుందో ఈ నివేదిక ప్రదర్శించి చూపుతుంది. పాఠశాలలు, విద్యా సంస్థలు మరియు కమ్యూనిటీ స్థాయిలో వాతావరణ చర్యలు విద్యా వ్యవస్థ మరియు సమాజములోని నిస్సహాయతలను ఎలా నిర్మూలించగలవో కూడా ఇది చూపిస్తుంది. ఈ అంశాల వెంబడి, వాతావరణ మార్పును విద్య యొక్క వివిధ అంశాల లోనికి సమీకృతపరచడం యొక్క ప్రస్తుత సవాళ్ళు రెండింటినీ ఈ నివేదిక వెలికి తీస్తుంది మరియు ఈ సమస్యను చదువు ద్వారా ప్రస్తావించడానికి గల అవకాశాలను వివరిస్తుంది.

అంతిమంగా, భారతదేశంలోని విద్యావేత్తలందరూ దేశములో వాతావరణ మార్పును ప్రస్తావించడానికై సంబంధిత మరియు సమర్థవంతమైన విద్యను గ్రహించే దిశగా తప్పనిసరిగా పటిష్టమైన చర్య తీసుకోవడం కోసం సిఫారసులను ఈ నివేదిక జాబితా చేస్తుంది.



**పైన:** చిన్న విద్యార్థులు ప్లాస్టిక్ బాటిళ్ళను మొక్కల కొరకు కుండీలుగా తిరిగి ఉపయోగించుకొనుట. ఎ.ఎస్.ఎన్ స్కూల్, న్యూ ఢిల్లీ

# కనుగొన్న ముఖ్యాంశాలు

## భారతదేశంలో వాతావరణ మార్పును ప్రస్తావించడానికి గాను విద్య

విద్య ద్వారా భారతదేశం వాతావరణ మార్పును ఎలా ప్రస్తావిస్తుంది అనే సందర్భాన్ని పరిశోధించడం ద్వారా ఈ నివేదిక మొదలవుతుంది. ఒక వైపున విద్యా రంగముపై వాతావరణ మార్పు యొక్క వివిధ ప్రభావాలు, మరో వైపున వాతావరణ మార్పును ప్రస్తావించడంలో విద్య యొక్క పాత్రపై విశ్లేషణలు కూడా ఇందులో పొందుపరచబడ్డాయి.

ప్రత్యేకించి భారతదేశంలో వేడిమి ఉనికి మరియు వడగాడ్పులు, అస్థిరమైన వాతావరణ ఘటనలు, వాతావరణ-ప్రేరిత స్థాన మార్పిడి మరియు వలసల కారణంగా వాతావరణ మార్పు మొత్తం మీద విద్యా సానుకూల వ్యవస్థపై ప్రత్యక్ష మరియు పరోక్షమైన ప్రభావాలను కలిగి ఉంది. ఈ ప్రభావాలు అభ్యాసకులను, వారి అభ్యసన వాతావరణాలు మరియు అభ్యసన అవకాశాలను ప్రభావితం చేస్తాయి మరియు వాతావరణ మార్పుతో ముడిపడి ఉన్న వివిధ అంశాల వల్ల పిల్లల కొరకు అధికమైన ఆరోగ్య ముప్పుల ఫలితాలనిస్తాయి.

వాతావరణ మార్పు యొక్క ప్రభావాలు భారతదేశంలో, దేశవ్యాప్తంగా ప్రత్యేకించి అల్పాదాయ మరియు నిస్సహాయ వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్యకు సమానమైన ప్రాప్యతను అందించడంలో ప్రస్తుతమున్న సవాళ్ళను మరింత తీవ్రతరం చేస్తాయి. దీనిని ప్రస్తావించి మరియు రూపుమాపడానికి ఉన్న మార్గాలలో ఒకటి విద్యను సతతహరితం చేయడం – విద్యా మౌలిక సదుపాయాలు మరియు సంస్థలను వాతావరణ-సిద్ధతగా మరియు వాతావరణాన్ని-తట్టుకునేవిగా చేయడం (సతతహరిత పాఠశాలలు), పాఠ్యాంశాలలో వాతావరణ మార్పు విద్యను సమీకృతపరచడం(సతతహరిత పాఠ్యప్రణాళిక), వాతావరణ మార్పుపై ఉపాధ్యాయులు, విధాన-రూపకర్తలు, స్కూల్ లీడర్లు మరియు విద్యా హక్కుదారులకు శిక్షణ (ఉపాధ్యాయ శిక్షణ మరియు విద్యా వ్యవస్థల సమర్థతలను సతతహరితం చేయుట), మరియు వాతావరణ మార్పును జీవిత కాల అభ్యసనములో సమీకృతపరచుట (సమాజాల సతత హరితం). ఇవి, 2022 సెప్టెంబరులో జరిగిన విద్యా పరివర్తన మహాసభలో ఐక్యరాజ్య సమితి సెక్రెటరీ జనరల్ గారిచే ప్రారంభించబడిన వాతావరణ కార్యాచరణ దిశగా ఒక ప్రాపంచిక చొరవ అయిన సతత హరిత విద్యా భాగస్వామ్యానికి (GEP) నాలుగు మూలస్తంభాలు, మరి దానికి యునెస్కో సచివాలయముగా పని చేస్తోంది. ఈ నివేదిక GEP యొక్క నాలుగు మూలస్థంభాల ద్వారా భారతదేశం యొక్క విద్యావిషయక సందర్భమును విశ్లేషిస్తుంది, మరియు వాతావరణ మార్పు విద్యను ప్రోత్సహించడానికి ప్రస్తుతం అమలులో ఉన్న వివిధ చొరవలు మరియు వినూత్నతలను వెలుగు లోనికి తెస్తుంది.

భారతదేశంలో, వాతావరణ మార్పు విద్య యొక్క ప్రాముఖ్యత గుర్తించబడింది మరియు వాతావరణ మార్పుపై అవగాహనను పెంపొందించి దానిపై జ్ఞానాన్ని పెంచడానికి అనేకమైన విస్తృత-వ్యాప్తి గల విద్యా కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఇవి పాఠశాలలు మరియు కళాశాలల లోపున పాఠ్యాంశ ప్రణాళికలు, కార్యక్రమాలు మరియు చొరవలు; ఉపాధ్యాయుల శిక్షణ మరియు వనరుల అభివృద్ధి మరియు అందజేత; యువత కొరకు అవగాహనా సదస్సులు మరియు హరిత నైపుణ్యాల కార్యక్రమాలు; మరియు వాతావరణాన్ని తట్టుకునే కార్యాచరణలను ప్రోత్సహించడానికి స్థానిక సమాజాలను సాధికారపరచే చొరవలలో వాతావరణ విద్య యొక్క విధాన-స్థాయి సమీకృతాన్ని చుట్టుముట్టి ఉంటాయి. అట్టి చొరవలు జాతీయ మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యా సంస్థలు, విద్యావేత్తలు, బహుపాక్షిక సంస్థలు, పౌర సమాజ

సంస్థలు, యువత అదేవిధంగా ప్రైవేట్ రంగంతో సహా వివిధ హక్కుదారులచే ముందుకు నడపబడతాయి. ఈ నివేదిక ఈ చొరవలలో కొన్నింటిని కలిగి ఉంటుంది మరియు వాతావరణ మార్పును రూపుమాపి మరియు దానిని అలవరచుకోవడంలో భారతీయ హక్కుదారుల చాతుర్యాన్ని ప్రదర్శించి చూపే అనేక కథా ఉదంతాలను ఎత్తి చూపుతుంది.

వాతావరణ మార్పుపై ఐక్యరాజ్య సమితి ఫ్రేమ్వర్క్ మహాసభ (UNFCCC)కు ఒక హోదాదారుగా, మహాసభ యొక్క ఆర్టికల్ 6 క్రింద మరియు ఇప్పుడు వాతావరణ సాధికారత కొరకు కార్యాచరణ (ACE)గా చెప్పబడుతున్న ప్యారిస్ ఒప్పందము యొక్క ఆర్టికల్ 12 క్రింద పేర్కొనబడినట్లుగా భారతదేశం కూడా వాతావరణ పరిష్కారాలలో నిమగ్నం కావడానికై సమాజం యొక్క సభ్యులందరినీ సాధికారపరచడానికి చురుగ్గా పని చేస్తుంది. విద్యకు సంబంధించిన దృక్కోణం నుండి చూస్తే, ఈ నివేదిక భారతదేశంలోని వివిధ పాలసీ చొరవలు మరియు ప్రభుత్వ-నేతృత్వం లోని ACE యొక్క కార్యక్రమాలలో ఆరు మౌలిక అంశాలను క్రోడీకరించింది, అవి: విద్య, శిక్షణ, సమాచారం, అవగాహన, ప్రజా భాగస్వామ్యం మరియు వాతావరణ మార్పుపై అంతర్జాతీయ సహకారము.

దేశమంతటా, వాతావరణ మార్పు విద్య అనేది ప్రస్తుతం ఏది ఏమైనా పర్యావరణ విద్యలో భాగంగా ఒక పరిమితమైన పద్ధతిలో చేర్చబడి ఉంది. సర్వోన్నత న్యాయస్థానము ద్వారా 1991 లో ఒక నిర్దేశముచే నియత విద్యలో పర్యావరణ విద్యను తప్పనిసరి చేసినట్టి ప్రపంచ దేశాలు కొన్నింటిలో భారతదేశం ఒకటి. తదనంతరం, ఇది విద్యా పరిశోధన మరియు శిక్షణా మండలి (NCERT) వారు 2005 జాతీయ పాఠ్యాంశ ప్రణాళిక ఫ్రేమ్వర్క్ ప్రకారము ప్రాథమిక విద్య దశలో పర్యావరణ అధ్యయనాల పాఠ్యాంశమును ప్రవేశపెట్టడానికి దారితీసింది. ఉన్నత తరగతుల్లోని విద్యార్థుల కొరకు, వాతావరణ మార్పు యొక్క కొన్ని భావజాలములు ఇదివరకే బోధించబడిన సామాన్యశాస్త్రము మరియు భౌగోళిక శాస్త్రము వంటి పాఠ్యాంశాలలో సమీకృతపరచబడ్డాయి.

వాతావరణ మార్పు అభ్యసనాన్ని పెంపొందించడంలో మరింత సమర్థవంతమైనవిగా ఉండే బోధనా సంబంధిత విధానాలను కూడా ఈ నివేదిక విశ్లేషిస్తుంది. అటువంటి బోధనా పద్ధతులు బోధన-అభ్యసన అనుభవాన్ని మరింత నిమగ్నాత్మకం చేస్తాయి మరియు స్థానిక అర్థాలలో వాతావరణ మార్పు సమస్యల పట్ల అవగాహనను మరింత పెంచుతాయి, అదేవిధంగా స్థానిక చర్యలను చేపట్టి ముందుకు తీసుకువెళ్ళడానికి అభ్యాసకుల సమర్థతను పెంచుతాయి.




**కుడి వైపున:** 6 'R' లను అభ్యసించాల్సిన ప్రాముఖ్యతను బోధించడానికి కళాత్మక కార్యక్రమాలు సహాయపడగలుగుతాయి. ప్లానెట్ డిస్కవరీ సెంటర్, సితుఈ, గుజరాత్.

# భారతదేశం కొరకు సవాళ్ళు

వాతావరణ మార్పును సమీకృతపరచడానికై లోటుపాట్లను పూరించి మరియు విద్యా వ్యవస్థల సామర్థ్యాలను పెంపుదలకు గాను సవాళ్ళను ప్రస్తావించి పరిష్కరించడానికి పాఠశాలలు, విద్యా సంస్థలు, విద్యావేత్తలు మరియు ఉపాధ్యాయుల నుండి ప్రయత్నాలు మరియు కార్యాచరణలు అవసరమవుతాయి.

వాతావరణ మార్పు యొక్క సంక్లిష్టత, భారతదేశం యొక్క విద్యా వ్యవస్థ యొక్క విస్తృతి మరియు భారతీయ విద్యారంగంలో ప్రస్తుతమున్న సమస్యల్ని బట్టి చూసినప్పుడు, విద్య ద్వారా వాతావరణ మార్పును ప్రస్తావించడమనే కార్యం దాని స్వంత సవాళ్ళ కూర్పు నుండి వస్తుంది.

వాతావరణ మార్పును అర్థవంతంగా ప్రస్తావించే సమస్యల శ్రేణి చుట్టూ ఈ నివేదిక గురి పెడుతుంది – అందులో మొదటిది, వాతావరణ మార్పు విద్యను పాఠ్యాంశ ప్రణాళికలో సమీకృతం చేస్తూనే దాని దృక్కోణమును నిర్వచించేది, పర్యావరణ విద్య మరియు సుస్థిరాభివృద్ధి కొరకు విద్యతో అది ఒకదానిపై మరొకటి ఆధారపడటం గమనిస్తూ. వాతావరణ మార్పు విద్య యొక్క కీలక మౌలికాంశాలు మరియు దాని స్థానిక సందర్భ పరిస్థితి గట్టిగా నొక్కి చెప్పబడేలా మరియు ఒక వ్యవస్థీకృత, అంతర శిక్షిత మరియు పురోగమనాత్మక తీరులో ఉండేలా చూసుకోవడానికై అది తదుపరి పాఠ్యాంశాల రూపకర్తలు మరియు పాఠ్యపుస్తకాల రచయితల మీద బాధ్యతను ఉంచుతుంది.

ప్రాపంచిక మరియు జాతీయ స్థాయిలోని విధానాలలో కూడా, ప్రత్యేకించి వాతావరణ మార్పుపై విద్యను ప్రాధాన్యతీకరణ చేయకుండా వాతావరణ మార్పును పరిష్కరించాలనే వాటిలో లోటుపాట్లు ఉన్నాయి. ఈ నివేదిక, ఒక సమస్యల శ్రేణిని పట్టించుకుంటూ - విధానాలు, ఉపాధ్యాయుల శిక్షణ మరియు ఉపాధ్యాయ వనరుల లోని లోటుపాట్ల నుండి పాఠ్యాంశప్రణాళిక, సమర్థవంతమైన బోధన, విశ్లేషణ మరియు హరిత నైపుణ్యాలలోని లోటుపాట్ల వరకూ, మరియు ఆర్థికవ్యయం మరియు అమలులో లోటుపాట్ల విషయానికి సంబంధించిన సవాళ్ళ యొక్క బహుముఖ కోణాలను వెలికి తీసింది. వాతావరణ మార్పును సమీకృతపరచడానికై లోటుపాట్లను పూరించి మరియు విద్యా వ్యవస్థల సామర్థ్యాలను పెంపుదల చేసేందుకు గాను పాఠశాలలు, విద్యా సంస్థలు, విద్యావేత్తలు మరియు ఉపాధ్యాయుల నుండి ప్రయత్నాలు మరియు కార్యాచరణలు అవసరమవుతాయి.

వాతావరణ వైపరీత్యాల కారణంగా అభ్యసన స్థానభ్రంశం మరియు అభ్యసన లేమి కూడా విద్యకు ప్రాప్యత, సమానత్వం మరియు నాణ్యతా సమస్యలు వెల్లువెత్తడానికి గల సవాళ్ళలో ఒకటి అయింది. చివరగా, దేశం కొరకు ఇతర అభివృద్ధి ప్రాధాన్యతల దృష్టితో చూస్తే, వాతావరణ మార్పు విద్యకు ఆర్థిక సహాయం చేయడమనేది ఒక సవాలుగా గుర్తించబడింది.

# భారతదేశం కొరకు అవకాశాలు

వాతావరణ మార్పు విద్యకు సంబంధించి సవాళ్ళు ఉన్నప్పటికీ, భారతీయ విద్యా వ్యవస్థలో దానిని సమీకృతపరచడానికి అవకాశాలు కూడా ఉన్నాయి. భారతదేశం యొక్క సార్వత్రిక వాతావరణ నిబద్ధతలు మరియు జాతీయ ఉద్దేశ్యాలను నెరవేర్చడానికి, అదేవిధంగా మెరుగ్గా తయారై వాతావరణ మార్పు యొక్క ముప్పులు మరియు ప్రభావాలను తగ్గించడానికి వ్యక్తిగత మరియు సమిష్టి చర్యను అనుకూలపరచగల వాతావరణాన్ని తట్టుకునే సమాజాన్ని నిర్మించుకొని అగత్య అవసరాన్ని ఉపయోగించుకోవడం ద్వారా ఇది సాధ్యమవుతుంది.

పాఠ్యాంశప్రణాళికలో వాతావరణ మార్పును సమీకృతం చేయడానికి ఉన్న మొదటి అవకాశాలలో ఒకటి పాఠశాల విద్య కొరకు 2023 జాతీయ పాఠ్యాంశప్రణాళిక ఫ్రేమ్వర్క్ యొక్క రాబోయే అమలులో సమర్పించబడింది, అది అన్ని తరగతులు మరియు సబ్జెక్టుల వ్యాప్తంగా పాఠశాల పాఠ్యాంశాలు, సిలబస్ మరియు పాఠ్యపుస్తకాలను ఆధునీకరించి మరియు సవరించడానికి విద్యా హక్కుదారులకు ఒక అవకాశాన్ని అందిస్తుంది. ఇది వివిధ సబ్జెక్టులు మరియు తరగతుల వ్యాప్తంగా అంతర శిక్షిత విధానము, స్థానిక సందర్భీకరణ మరియు వ్యవస్థల ఆలోచనా విధానమును అవలంబించడం ద్వారా వాతావరణ మార్పు భావనలు మరియు విషయమును వ్యవస్థీకృత, పురోగమనాత్మక మరియు సంపూర్ణ రీతిలో సమీకృతపరచే సవాలును ప్రస్తావించడానికి అవకాశాన్ని బహిర్గతం చేస్తుంది.

సమీకృతం కూడా, ఉపాధ్యాయులు మరియు బోధకులు నిరంతర వృత్తిపరమైన అభివృద్ధిని సాధించడానికి గాను వాతావరణ మార్పు మరియు సుస్థిరత్వము వంటి సమకాలీన బోధనాంశాలను నేర్చుకోవడం ద్వారా సేవకు ముందు మరియు సేవలో ఉన్నప్పటి ఉపాధ్యాయ శిక్షణ కోర్సులను ఆధునీకరించి మరియు అభివృద్ధిపరచే సాధ్యతకు వీలు కలిగిస్తుంది.

వివిధ బోధన-అభ్యసన విధానాలు మరియు బోధనా పద్ధతుల దిశగా ఇది ఉపాధ్యాయులకు తర్ఫీదునిస్తుంది, దానిని సమర్థవంతమైన వాతావరణ మార్పు అభ్యసనానికై అలవరచుకోవచ్చు. పైపెచ్చుగా, వాతావరణ భద్రత పెరగడానికి గాను సంపూర్ణ- పాఠశాల నిమగ్నత నుండి పాఠశాల విద్యా వ్యవస్థ, పాఠశాల సదుపాయాలు మరియు పనులను ఉన్నతీకరించడం, వాటి పరిపాలనలో సుస్థిరతా అంశాలను అలవరచుకోవడం, మరియు సమాజాలతో నిమగ్నం కావడం ఇంకా భాగస్వామ్యాలను నిర్మించడం వంటి అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చు. తత్ఫలితంగా, పాఠశాల వ్యవస్థలు మరింత తట్టుకునేలా, వాతావరణ హితమైన విలువలు మరియు వైఖరుల పట్ల చేకూర్పు మరియు ధ్యాస ఉండేలా ప్రోత్సహించబడతాయి మరియు ఏదైతే బోధించబడిందో దానిని అభ్యసించేలా అభ్యాసకులను ప్రోత్సహించడం జరుగుతుంది. పాఠశాల స్థాయిలో ఈ చొరవలతో పాటుగా, ఉన్నత విద్యా స్థాయి కూడా వాతావరణ మార్పు విద్యను సమీకృతపరచడానికి అత్యంత సంభావ్యతను కలిగియుంది, గమనించదగిన ఒక్క ఉదాహరణ ఏమిటంటే, గ్రాడ్యుయేట్ దిగువ స్థాయి పర్యావరణ విద్య కొరకు మార్గదర్శకాలు మరియు పాఠ్యాంశ ప్రణాళికా ఫ్రేమ్వర్క్ ని ఇటీవలనే ప్రవేశపెట్టడమే (UGC, 2023).

అంతిమంగా ఈ నివేదిక, కమ్యూనిటీలను సాధికారపరచే సమస్యలు, సాంప్రదాయక పరిజ్ఞాన వ్యవస్థల పునఃపరిగణన మరియు సంరక్షణ, మరియు భారతదేశంలో వాతావరణ కార్యాచరణ స్వంతదనమును నిలుపుకోవడం మరియు దేశవ్యాప్తంగా వాతావరణ విద్యను ముందుకు తీసుకెళ్ళడంలో హక్కుదారులందరి మధ్య భాగస్వామ్యాలను ప్రోత్సహించడం వంటి సమస్యలను కూడా ఎత్తి చూపుతుంది.

7

# సిఫారసులు

### సిఫారసు 1

## విద్య ద్వారా వాతావరణ మార్పును ప్రస్తావించడానికి గాను సమిష్టి చర్య కొరకు అగత్యమైన అవసరాన్ని నొక్కి చెప్పుట.

విద్య ద్వారా వాతావరణ సమస్యలను ప్రస్తావించాలనే భారతదేశ అవసరాన్ని త్వరగా గుర్తించడానికి గాను అనేక కీలకమైన మైలురాళ్ళు జ్ఞాపకంచేయు అంశాలుగా పనిచేశాయి, ప్రత్యేకించి మునుపటి జాతీయ పాఠ్యాంశప్రణాళికా ఫ్రేమ్వర్క్స్ (1975, 1988); పర్యావరణ విద్యకు అంకితమైన శ్రేష్టతా కేంద్రము, మరియు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ (1984); మరియు భారతదేశంలో పర్యావరణ విద్యను తప్పనిసరి చేయాలనే సర్వోన్నత న్యాయస్థానపు నిర్దేశము (1991). ఈ అత్యంత ముఖ్యమైన నిర్ణయాలు వాతావరణ మార్పుతో సహా పర్యావరణ సమస్యలను ఎదుర్కోవడానికి ఒక శక్తివంతమైన సాధనముగా విద్య యొక్క పాత్రను తెలియబరచాయి.

ఈ రోజున, వాతావరణ మార్పు యొక్క ప్రభావాలు నానాటికీ పెరుగుతూ ఉండటం వల్ల, సర్వోన్నత న్యాయస్థానముచే నెలకొల్పబడిన ప్రాథమిక సూత్రాలను నొక్కి చెప్పడం మరియు వాతావరణంపై అవగాహన కల్పించడానికి మరియు సుస్థిర జీవనశైలులు మరియు సమిష్టి కార్యాచరణకు దారితీసే విలువలను మనసుల్లో జొప్పించడానికి గాను వాతావరణ మార్పు యొక్క అంశాలను విద్యలో సమీకృతం చేయడం మరింత ముఖ్యము. ఆదర్శవంతమైన సన్నివేశంలో, వ్యక్తులందరూ వాతావరణ మార్పు యొక్క వ్యక్తిగత మరియు స్థానిక ఔచిత్యాన్ని గ్రహించాలి మరియు స్వీయ-ప్రేరణ అనే ఒక భావన క్షేత్ర స్థాయిలో పటిష్టమైన కార్యాచరణ ఉండేలా చూసుకునే దిశగా వారిని ముందుకు నడిపించాలి. అట్టి కార్యాచరణ యొక్క కొన్ని ఉదాహరణలలో, కర్బన పాదముద్రలను తగ్గించడం, పునరుత్పాదక ఎనర్జీకి మద్దతు ఇవ్వడం, వనరులను సంరక్షించడం లేదా సుస్థిరమైన పాలసీల కొరకు న్యాయపోరాటం చేయడం చేరి ఉంటాయి.

వాతావరణ మార్పును సరిదిద్ది మరియు అవలంబించడానికి అగత్య అవసరంగా, మనస్తత్వాలను మార్చుకోవడం, ప్రవర్తనల్ని మార్చుకోవడం, మరియు విద్యా సంస్థలు, విధాన రూపకర్తలు, ప్రభుత్వేతర సంస్థలు, యువత మరియు కమ్యూనిటీ సభ్యుల్లో స్వంతదనపు భావనను ప్రోత్సహించడమనేది తప్పనిసరి. మన గతం నుండి గుణపాఠాలను నేర్చుకోవడం మరియు వాతావరణ మార్పును ప్రస్తావించడానికి ఒక కీలకమైన సాధనముగా విద్య పట్ల మన నిబద్ధతను పునరుద్ఘాటించడం ద్వారా సుస్థిరమైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి మరియు వాతావరణ మార్పు యొక్క విధ్వంసకర ప్రభావాలను నిర్వహించుకోవడానికి గాను ప్రస్తుత మరియు భవిష్యత్ తరాలను మంచి స్థితిలో ఉంచవచ్చు.

---

### సిఫారసు 2

## అన్ని అభివృద్ధి విధానాల లోనూ వాతావరణ విద్య పాఠ్యాంశమును చేర్చుట

అందరి అవసరాలు మరియు ఆకాంక్షలను సుస్థిరమైన మరియు చేకూర్పుతో కూడిన రీతిలో నెరవేర్చే అభివృద్ధి యొక్క భారీ సవాలు దృష్టితో వాతావరణ మార్పు విద్యను రూపకల్పన చేయాల్సి ఉంటుంది. ఇది ప్రత్యేకించి వాతావరణ మార్పుతో నేరుగా వ్యవహరించే ప్రతీ అభివృద్ధి-సంబంధిత విధానము కూడా, ప్రత్యేకించి వాతావరణ- సంబంధిత సమస్యలను ప్రస్తావించడానికి విద్యను సమీకృతం చేసే వ్యూహాలలో ఒకటిగా అంకితమైన భాగాంశమును కలిగి ఉండాలని కోరుతుంది. వాతావరణ మార్పును ప్రస్తావించడంలో విద్య యొక్క సంభావ్య సమర్థతను గుర్తించడానికి గాను, భారతదేశంలోని ప్రతీ అభివృద్ధి - సంబంధిత విధానములో దాని సమీకృతాన్ని ప్రాధాన్యతీకరించడం అవసరమై ఉంటుంది. వాతావరణ మార్పు అనేది బహుళ రంగాలు మరియు ప్రాంతాలను ప్రభావపరచే ఒక ప్రాపంచిక సవాలు, మరియు విద్య అనేది వాతావరణ మార్పుకు ప్రపంచవ్యాప్త స్పందన యొక్క ఒక ఆవశ్యకమైన వ్యూహాత్మక మౌలికాంశము. దీని అంతర క్రమశిక్షణా స్వభావముతో, వాతావరణ మార్పు యొక్క కారణాలు మరియు పర్యవసానాలను గుర్తించి మరియు అర్థం చేసుకోవడానికి అభ్యాసకులు మరియు ఉపాధ్యాయులతో సహా హక్కుదారులందరినీ సాధికారపరచడం మరియు వాతావరణ మార్పును ప్రస్తావించడం పట్ల సమర్థవంతమైన కార్యాచరణ తీసుకోవడానికి తగిన పరిజ్ఞానము, నైపుణ్యాలు మరియు వైఖరులతో వారిని సమృద్ధపరచడం ద్వారా విద్య ఒక కీలక పాత్రను పోషించవచ్చు. ఇందువల్ల విద్య మరియు ప్రజా అవగాహనను పెంపొందించడం, శిక్షణ మరియు సామర్థ్య పెంపుదల అవకాశాలను అందించడం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, కచ్చితమైన వాతావరణ సమాచార ప్రాప్యతను చూసుకోవడం మరియు హక్కుదారుల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలు అనివార్యమవుతాయి.

అంతరాయం లేని సమీకృతాన్ని సాధించడానికి గాను, విధాన నిర్ణేతలు, పరిపాలకులు, యువత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో సహా విద్యా హక్కుదారులు వాతావరణ విధానాల లోపున విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సలహా ఇవ్వాలి. అలా చేయడం ద్వారా, వివిధ రంగాల వ్యాప్తంగా వాతావరణ సవాళ్ళను ప్రస్తావించడానికి సుసంపన్నమైన ఒక పరిజ్ఞాన సమాజమును భారతదేశం రూపొందించుకోగలుగుతుంది.

**సిఫారసు 3**

# విద్య యొక్క అన్ని దశలలోనూ వాతావరణ మార్పును సమీకృతపరచుట

వాతావరణ మార్పు విద్య విధిగా ఆశాభావం మరియు ఆశావాద భావన యొక్క సానుకూల సందేశాన్ని అందించాలి, మరియు  వాతావరణ మార్పు యొక్క సమస్యను ప్రస్తావించడం కూడా అన్ని దేశాల యొక్క సరియైన మరియు ఆకాంక్షతో కూడిన అభివృద్ధిని పరిగణనలోనికి తీసుకోవాలి. అంతవరకు చూస్తే, వాతావరణ మార్పు విద్య అనేది తనకు తానుగా సుస్థిర అభివృద్ధి యొక్క విస్తృతమైన పరిధి లోపున సముచితమైన విధంగా ఉంచబడాలి.

వాతావరణ మార్పు పట్ల అభ్యాసకుల అవగాహనను పెంపొందించడానికి మరియు పరిష్కారాలను ఉత్పన్నం చేయడానికి అవసరమైన సమస్యా-పరిష్కార మరియు కీలక-ఆలోచనా నైపుణ్యాలను ఉత్తేజితం చేయడానికి భారతీయ పాఠ్యాంశప్రణాళిక లోపున వాతావరణ మార్పు విద్య యొక్క సమర్ధవంతమైన సమీకృతమును కొనసాగించడం చాలా ముఖ్యం. వాతావరణ మార్పు మరియు సుస్థిరతా సమస్యలను ప్రస్తావించడానికి గాను ఇప్పటికే ఉన్న విద్యా కార్యక్రమాలను వివిధ వయో సమూహాలు మరియు విద్యా స్థాయిలకు అనుగుణంగా తిరిగి బోధించాలి మరియు సందర్భోచితం చేయాలి, తద్వారా అభ్యాసకులు పరిపక్వత పొంది తమ అవగాహనను పెంపొందించుకునేటప్పుడు ఈ భావనలను మరింత లోతుగా మరియు సంక్లిష్టతతో పరిచయం చేయవచ్చు మరియు బోధించవచ్చు. ఈ విధానం జాతీయ విద్యా విధానం 2020 లో పేర్కొనబడిన దార్శనికతకు అనువైనదిగా ఉంటుంది, అది సమగ్ర అభివృద్ధి మరియు సుస్థిరతను నొక్కి చెబుతుంది.

పునాది మరియు తయారీపూర్వకమైన దశ నుండి ప్రారంభించి, విద్యార్థులు సుస్థిరమైన అలవాట్లను పెంపొందించుకోవాలి మరియు పరిరక్షణ యొక్క విలువలు, ప్రకృతి మరియు సంస్కృతిలో అవి పాతుకుపోవడం గురించి తెలుసుకోవాలి. మధ్య దశలో, సానుకూల చర్యలు మరియు హరిత నైపుణ్యాల పట్ల నొక్కి చెబుతూనే విద్యార్థులకు అంతర శిక్షిత వాతావరణ మార్పు భావజాలములను పరిచయం చేయాల్సి ఉంటుంది. ద్వితీయ దశలో, విద్యార్థులు నిర్దిష్ట వాతావరణ ప్రభావాలు, నిస్సహాయతా అంశాలు, న్యాయం మరియు చర్యలు వంటి అంశాలను తరచి శోధించవచ్చు మరియు ప్రయోగాత్మక అభ్యసనంలో చురుకుగా పాల్గొనవచ్చు. ఉన్నత విద్యా స్థాయిలలో, లోతైన వాతావరణ పరిజ్ఞానము, నిర్మూలన మరియు అలవరచుకొను వ్యూహాలు, అంతర్జాతీయ ఒప్పందాలు మరియు వాతావరణ మార్పు యొక్క పర్యావరణ-మానసిక సంబంధిత అంశాలపై విద్యార్థులు దృష్టి సారించాలి.

సబ్జెక్టులు మరియు స్థాయిల వ్యాప్తంగా అభ్యసన ఫలితాలను వాతావరణ విద్యతో సమన్వయం చేసుకోవడం కూడా సమగ్ర కవరేజీ ఉండేలా నిర్ధారిస్తుంది మరియు వాతావరణ మార్పు గురించిన అభ్యసనం యొక్క అంతర క్రమశిక్షణా స్వభావమును ఎత్తి చూపుతుంది. సంపూర్ణమైన, దశ-నిర్దిష్ట విధానము అభ్యాసకులలో వాతావరణ మార్పు యొక్క లోతైన అవగాహనను పెంపొందిస్తుంది, ఈ ప్రాపంచిక సమస్య పట్ల వారి వ్యక్తిగత అనుసంధానతను వృద్ధి చేస్తుంది మరియు బాధ్యతాయుతమైన వాతావరణ కార్యాచరణ మరియు నిర్మూలన దిశగా వారి నిమగ్నతకు ప్రేరణ కలిగిస్తుంది.

**దిగువన:** పునాది దశలో నేర్చుకోవడం: ఒక తమాషా కార్యక్రమంలో చెట్టు బెరడును కనుక్కుంటున్న పిల్లలు. ప్లానెట్ డిస్కవరీ సెంటర్, సిఈఈ, గుజరాత్.



సిఫారసు 4

## విద్యా సంస్థలు హరితంగా మరియు వాతావరణ-సంసిద్ధతతో ఉండేలా మద్దతు ఇవ్వడం

విద్యను పరిరక్షించి మరియు వాతావరణ సవాళ్లకు భవిష్యత్తు తరాలను సిద్ధం చేయడానికి గాను, పాఠశాలల నుండి విశ్వవిద్యాలయాల వరకూ విద్యాసంస్థలను హరిత మరియు వాతావరణాన్ని తట్టుకునే వాతావరణంగా పరివర్తన చేయాల్సిన అవసరం ఉంది. ఈ చొరవ యందు మౌలిక సదుపాయాలు, ఇంధన వ్యవస్థలు, నీటి యాజమాన్యము, వ్యర్థాల తగ్గింపు, హరిత ప్రదేశాలు మరియు విపత్తు సంసిద్ధతతో సహా వివిధ అంశాలు చుట్టుముట్టి ఉండాలి.

వాతావరణ-హితమైన భవన రూపకల్పనలు, పునరుత్పాదక ఇంధన వనరులు మరియు సుస్థిరమైన నీటి ఆచరణలను అవలంబించడం ద్వారా విద్యాసంస్థలు తమ కర్బన పాదముద్రలను తగ్గించి పర్యావరణ బాధ్యతను ప్రదర్శించగలుగుతాయి. స్థానిక మొక్కలతో పచ్చని ప్రదేశాలను ఏర్పరచుకోవడం వల్ల జీవవైవిధ్యం పెంపొందడమే కాకుండా విద్యార్థులు మొదట్లోనే పర్యావరణ భావనలను అర్థం చేసుకోవడానికి సజీవ తరగతి గదులను రూపొందించుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది.

వాతావరణ-సంబంధిత కార్యకలాపాలలో విద్యార్థులను నిమగ్నం చేయడం వల్ల ఆచరణాత్మక జ్ఞానం పెంపొందడంతోపాటు, అది వాతావరణ స్పృహ కలిగిన పౌరులుగా వారిని సాధికారపరుస్తుంది. తదుపరిగా, ఈ ప్రయత్నాలలో కమ్యూనిటీలు పాల్గొనేలా చేయడం స్థానిక పరిష్కారాలకు మరియు తట్టుకునే శక్తిని పెంపొందిస్తుంది మరియు మరీ ముఖ్యంగా, స్వంతదనాన్ని నెలకొల్పుతుంది మరియు కార్యాచరణ కొనసాగింపును ప్రోత్సహిస్తుంది.

ఈ సిఫారసు అనుభవపూర్వకమైన అభ్యసనం, విమర్శనాత్మక ఆలోచన మరియు సమాజ నిమగ్నతను ప్రోత్సహిస్తూ, జాతీయ వాతావరణ లక్ష్యాలు మరియు విద్యా విలువలకు అనువుగా ఉంటుంది. భారతదేశంలోని ప్రతీ విద్యా సంస్థ కూడా సుస్థిరమైన మరియు వాతావరణ-సిద్ధతా భవిష్యత్తుకు దోహదపడేలా చూసుకోవడానికి గాను, దీనికి విధానపరమైన మద్దతు, సమన్వయ సహకారము మరియు భాగస్వామ్యాలు అవసరమై ఉంటాయి.

---

సిఫారసు 5

## వాతావరణ మార్పు దృష్టి కోణాలను హరిత నైపుణ్యాలు మరియు వృత్తిపరమైన విద్యా కార్యక్రమాల లోనికి పొందుపరచుట

సుస్థిరమైన ఉపాధిని పెంపొందించుకుంటూ హరిత మరియు నికర శూన్య ఆర్థిక వ్యవస్థకు పరివర్తన చెందాలనే కోరికలను నెరవేర్చడానికి గాను, భారతదేశ విద్యా వ్యవస్థ లోనికి వాతావరణ మార్పు-సంబంధిత హరిత నైపుణ్యాలను చేర్చడం అత్యంత అవసరము. ఈ సమగ్రత ప్రాథమిక పాఠశాలల స్థాయి నుండి ఉన్నత విద్యా సంస్థల వరకూ అన్ని విద్యా స్థాయిల లోనికీ వ్యాప్తి చెందాలి.

హరిత నైపుణ్యాలకై పెరుగుతున్న అవసరానికి విద్యావ్యవస్థ తగు విధంగా స్పందించాలి మరియు పునరుత్పాదక ఇంధనం, ఇంధన సామర్థ్యం, నీటి యాజమాన్యం మరియు సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ మరియు రీసైక్లింగ్, విద్యుత్ వాహనాలు, సుస్థిరమైన వస్త్రాలు, వ్యవసాయ సుస్థిరత్వం, అటవీ మరియు వన్యప్రాణి సంరక్షణ, హరిత నిర్మాణం, వాతావరణ అనుకూలత మరియు తట్టుకునే శక్తి, వాతావరణ

**దిగువన:** ఒక పెరటి తోట కార్యక్రమం సందర్భంగా విత్తనాలు నాటడం నేర్చుకుంటున్న బాలికలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తమిళనాడు.





**కుడి వైపున:** ఉపాధ్యాయుల శిక్షణ మరియు సామర్థ్య పెంపుదల కార్యశాల. రచనా స్కూల్, గుజరాత్.

సంబంధిత డేటా విశ్లేషణ, పర్యావరణ-పర్యాటకం, సుస్థిరమైన రవాణా మొదలైన రంగాలలో అభ్యాసకులకు విజ్ఞాన యాత్రలు మరియు శిక్షణను అందించాలి. ఈ నైపుణ్యాలను వృత్తి విద్య మరియు నైపుణ్య- అభివృద్ధి కార్యక్రమాలలో సమీకృతపరచాలి.

హరిత నైపుణ్యాలు మరియు విద్యను ప్రోత్సహించడం ద్వారా, హరిత ఆర్థిక వ్యవస్థచే కల్పించబడే సవాళ్లు మరియు అవకాశాల కోసం భారతదేశం తన శ్రామిక శక్తిని సిద్ధం చేయగలుగుతుంది. ఇది పర్యావరణ సంబంధిత ఆందోళనలను ప్రస్తావించడమే కాకుండా, అభివృద్ధి చెందుతున్న హరిత ఉద్యోగ విపణి కోసం సంసిద్ధంగా ఉండే నైపుణ్యం కలిగిన అభ్యర్థుల కూర్పును ఏర్పరచడంలో కూడా సహాయపడుతుంది, తద్వారా భారతదేశ ఆర్థికస్థితి ఎదుగుదల మరియు సుస్థిరతా లక్ష్యాలకు దోహదపడుతుంది.

**సిఫారసు 6**

## సమగ్రమైన వాతావరణ మార్పు విద్యా శిక్షణ మరియు వనరులతో ఉపాధ్యాయులను సాధికారపరచుట

వాతావరణ మార్పుకు సంబంధించి విద్యార్థుల పరిజ్ఞానము, నైపుణ్యాలు మరియు ధృక్పథాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ఒక కేంద్రీయ పాత్రను పోషిస్తారు. విద్యలో వాతావరణ మార్పును సమర్థవంతంగా ప్రస్తావించడానికి గాను, సర్వీసు-ముందస్తు మరియు సర్వీసు లోని కార్యక్రమాల ద్వారా విద్యాబోధకుల శిక్షణను ప్రాధాన్యతీకరించడం ముఖ్యం. అదే సమయంలో, సబ్జెక్టులు మరియు కార్యకలాపాలలో వాతావరణ మార్పు విద్యను సమీకృతపరచడం అనేది సబ్జెక్టులు మరియు శిక్షణాంశాల మధ్య సంబంధాన్ని నెలకొల్పుతుంది మరియు వాతావరణ మార్పు గురించి బోధించడానికి ఉపాధ్యాయులకు మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది.

సేవా-ముందస్తు ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలలో అంకితమైన వాతావరణ మార్పు విద్యా మాడ్యూళ్ళను చేర్చడం వల్ల, భవిష్యత్ విద్యాబోధకులు మరొక ఏకైక మరియు సంక్లిష్టమైన పాఠ్యాంశమును నేర్చుకునే భారం పెరగకుండానే తమ బోధనలో వాతావరణ మార్పు అంశాలను సమర్థవంతంగా సమీకృతం చేయడానికి అవసరమైన ప్రాథమిక జ్ఞానంతో సమృద్ధం అవుతారు. ఈ మాడ్యూళ్ళు సందర్భోచిత అభ్యసనం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పాలి మరియు వినూత్నమైన మార్గాలలో బోధనకు వీలు కల్పించాలి.

ఈ కార్యక్రమాలు ఉపాధ్యాయుల వయస్సుకు-తగిన బోధనా పద్ధతులను ఉపయోగించడం, విద్యార్థులను ప్రయోగాత్మక కార్యకలాపాలలో నిమగ్నం చేయడం, తరగతి గది చర్చలను సానుకూలపరచడం మరియు సుస్థిరమైన ప్రవర్తన పట్ల ప్రేరణ కలిగించడం వంటి సామర్థ్యాల పెంపుదలపై దృష్టి సారించాలి. అటువంటి యధావిధి మరియు అంకితమైనట్టి ఇన్-సర్వీస్ శిక్షణా కార్యక్రమాలను అభివృద్ధిపరచడం వల్ల ప్రస్తుతమున్న బోధకులు వాతావరణ మార్పు గురించి కచ్చితమైన మరియు ఆధునీకృతమైన పరిజ్ఞానమును అందుకునేలా నిర్ధారిస్తుంది.

అలా చేస్తున్నప్పుడు, ఉపాధ్యాయులు వాతావరణ మార్పులకు సంబంధించిన అంశాలను అదనపు పనిగా భావించకుండా, వారి రోజువారీ బోధనలో అంతరాయాలు లేకుండా సమీకృతం చేయడానికి వీలు కల్పించే తీరులో సూచనలు మరియు మద్దతును పొందేలా చూసుకోవడం కూడా చాలా అత్యవసరం. ఈ దిశగా, ఉపాధ్యాయులను పరిజ్ఞానం, సమర్థవంతమైన బోధనలు మరియు పర్యావరణ మరియు వాతావరణ అభ్యసనం మరియు కార్యాచరణకు సంపూర్ణమైన, సమగ్రమైన-పాఠశాల విధానాన్ని ప్రోత్సహించే సాధనాలతో సుసంపన్నం చేయాలి.



**పైన:** సమిష్టి చర్య: మొక్కలకు నీటితడిని అందించడానికై ఒక బృందముగా పని చేయుట. సంజీవని మెడిసినల్ గార్డెన్, గుజరాత్.

సిఫారసు 7

## హరిత భవిష్యత్తును నిర్మించడానికై యువతతో నిమగ్నమగుట

వాతావరణ మార్పు కలిగించే వైవిధ్యమైన సవాళ్ళను ప్రస్తావించడానికి గాను చిన్నవయసు వ్యక్తులను నిమగ్నం చేయడమనేది అత్యంత ఆవశ్యకం. నిస్సందేహంగా, వాతావరణ మార్పుపై నిర్ణయాలలో చిన్నవాళ్ళను నిమగ్నం చేయడమనేది, ఎవరి భవిష్యత్తు ఐతే ప్రభావితమవుతుందో వారిని నిమగ్నం చేసే బాధ్యతను ప్రతిబింబిస్తుంది.
వాతావరణ కార్యాచరణలో యువత క్రియాశీలక భాగస్వాములుగా మారడానికి సాధికారపరచే ఒక సమగ్రమైన వ్యూహం అవసరమై ఉంది. ఇది నిర్దిష్ట వాతావరణ సవాళ్లను పరిష్కరించేలా, యువత అవగాహనను పెంచడానికి వాతావరణ విద్యను ప్రోత్సహించేలా, మరియు వాతావరణ విధానాలకు సంబంధించిన నిర్ణయాత్మక ప్రక్రియలలో యువత ప్రమేయాన్ని ప్రోత్సహించేలా వారి నేతృత్వంలోని కార్యక్రమాలకు మద్దతునిస్తూ కొనసాగుతుంది.

పైపెచ్చుగా, సమర్థవంతమైన వాతావరణ కార్యాచరణ కోసం, హరిత ఉపాధి అవకాశాలకు అవసరమైన అర్హతలతో యువతను సుసంపన్నం చేస్తూ, అందుకు అవసరమైన మార్గదర్శకత్వం మరియు నైపుణ్యాలను అందించే మెంటర్షిప్ కార్యక్రమాల ద్వారా వారికి మద్దతు ఇవ్వాలి. యువత-నేతృత్వంలోని పరిశోధన మరియు వినూత్నతను ప్రోత్సహించడమనేది స్థానికమైన అదేవిధంగా సార్వత్రికమైన సందర్భాలకు రూపొందించబడే ఉత్తమ పరిష్కారాలకు దారి తీయగలదు. భారతదేశం యొక్క భౌగోళిక స్వరూపము మరియు వైవిధ్యత దృష్ట్యా, వివిధ రాష్ట్రాల్లోని యువకులను వారి అభిరుచి, సృజనాత్మకత మరియు తాజా దృక్పథాలతో పాటుగా నిమగ్నం చేయడం, ఒక పెద్ద దేశం యొక్క విభిన్న భౌగోళిక మరియు సందర్భోచిత అవసరాలను తీర్చగల పరిష్కారాలకు దారి తీయగలుగుతుంది. ఇది పర్యావరణానికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా యువత తమకు తాముగా మరియు రాబోయే తరాలకు కూడా ఉజ్వలమైన భవిష్యత్తును రూపొందించుకునేలా వారిని సాధికారపరుస్తుంది.

సిఫారసు 8

## వాతావరణ మార్పు విద్యలో స్వల్ప-కార్బన్ జీవనశైలులను ప్రోత్సహించే స్థానిక మరియు సాంప్రదాయక పరిజ్ఞానమును మిళితం చేయుట

భారతదేశం యొక్క మిషన్ లైఫ్ ఇనిషియేటివ్ కి అనుగుణంగా మరియు వాతావరణ మార్పు విద్యను పెంపొందించడానికి, విద్యా సంస్థలు మరియు సమాజాల మధ్య బంధాన్ని బలోపేతం చేసే ఒక సమగ్రమైన విధానము దేశానికి అవసరమై ఉంది. ఈ విధానంలో సుస్థిరత్వం మరియు తక్కువ-కర్బన జీవనాన్ని సలహా ఇచ్చే స్థానిక మరియు సాంప్రదాయక పరిజ్ఞాన వ్యవస్థలతో తిరిగి అనుసంధానం కావడం ఇమిడి ఉంటుంది. భారతదేశం సుస్థిర వనరుల యాజమాన్యము, వ్యర్థాల తగ్గింపు మరియు సహజ వనరుల సంరక్షణతో సహా సాంస్కృతిక మరియు పర్యావరణ సంప్రదాయాలలో వేళ్ళూనుకుపోయిన అట్టి విజ్ఞాన సంపదను కలిగి ఉంది. అట్టి సాంప్రదాయ పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకున్న పక్షములో, అది ఆధునిక, శాస్త్రీయ ఆచరణలు మరియు అవగాహనకు తాజా దృక్కోణాలను తీసుకురాగలదు మరియు భవిష్యత్ జీవన మార్గాలను సురక్షితపరచుకోవడంలో సహాయపడగలదు.

విద్యార్థులు తమ ప్రావీణ్యం మరియు తమ గత అనుభవాల నుండి నేర్చుకోవడానికి గాను రైతులు, చేతివృత్తులవారు మరియు గిరిజన పెద్దలతో సహా కమ్యూనిటీ సభ్యులతో చురుకుగా నిమగ్నం కావాల్సి ఉంటుంది. ఉదాహరణకు, వ్యవసాయ-పర్యావరణ సంబంధిత పరిజ్ఞానము, యోగా మరియు నీటి సంరక్షణ పద్ధతులు వంటి సాంప్రదాయక ఆచరణలు సుస్థిరమైన జీవనశైలులను పెంపొందించడానికి గాను విలువైన గ్రాహ్యతలను అందిస్తాయి. ఈ స్థానిక సాంప్రదాయాలను వాతావరణ మార్పు విద్య లోనికి సమీకృతపరచడం వల్ల, దేశం యొక్క సాంస్కృతిక మరియు పర్యావరణ వారసత్వ సంపదను పరిరక్షించుకుంటూ మరియు నిర్వహించుకుంటూనే వాతావరణ చర్యను ముందుకు నడిపే భవిష్యత్ నాయకులను వృద్ధి చేసినట్లవుతుంది.

### సిఫారసు 9

## వాతావరణ మార్పు విద్యలో వినూత్నతలను నెలకొల్పడానికై భాగస్వామ్యాలను ప్రోత్సహించుట

భారతదేశంలో అన్ని విద్యా దశల వ్యాప్తంగా సంపూర్ణమైన వాతావరణ మార్పు విద్యను అందించాలనే ప్రతిష్ఠాత్మక లక్ష్యాన్ని సాధించడానికి గాను, సృజనాత్మక ఆవిష్కరణలను పెంచి పోషించే విద్యా హక్కుదారుల మధ్య భాగస్వామ్యాలను నెలకొల్పడం అత్యంత ఆవశ్యకం అవుతుంది. ఈ సమన్వయ సహకార ప్రయత్నం ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలు, పాఠశాల పర్యావరణ వ్యవస్థలు (వివిధ విద్యా మండలులు, అనుబంధ విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్యాలతో సహా), ఉన్నత విద్యా సంస్థలు, పరిశోధనా సంస్థలు, ఆలోచనాపేత్తలు, యువత, బహుపాక్షిక నిధులు సమకూర్చేవారు, రంగ నిపుణులు, ప్రభుత్వేతర సంస్థలు మరియు పౌర సమాజ సంస్థలను చుట్టుముట్టి ఉండాలి.

ఈ భాగస్వామ్యాలు వాతావరణ మార్పు విద్యకు సమ్మిళిత విధానాన్ని నిర్ధారించుకుంటూ వనరులు, నిధులు, ప్రావీణ్యం మరియు పరిజ్ఞానం యొక్క సమన్వయ సహకారం మరియు భాగస్వామ్యాన్ని సానుకూలపరుస్తాయి. ఈ సహకార సమన్వయం ప్రామాణికీకృతమైన పాఠ్యాంశాలు, సమర్థవంతమైన బోధనా పద్ధతులు మరియు ఉపాధ్యాయ-శిక్షణా కార్యక్రమాలు మరియు వయస్సుకు-తగిన వాతావరణ సమాచార వ్యాప్తి వృద్ధికి వీలు కల్పిస్తుంది.

### సిఫారసు 10

## వాతావరణ మార్పుపై నమ్మకమైన సమాచారమును అందించడానికి అవగాహన విద్యా-కేంద్రిత పోర్టళ్ళను బలోపేతం చేయుట మరియు ఏర్పరచుట

వాతావరణ మార్పు అనేది, స్థానిక, జాతీయ మరియు ప్రపంచ స్థాయిల్లో పరిశోధన యొక్క ఆధునీకృత పరిజ్ఞానము, చొరవలు, వ్యూహాలు, విధానాలు మరియు పరిష్కారాల ఆవశ్యకతను తెలియజేస్తూ శీఘ్రంగా అభివృద్ధి చెందుతున్న రంగము. ప్రస్తుత మరియు విశ్వసనీయ వాతావరణ మార్పు సమాచార విస్తృత వ్యాప్తి మరియు చక్కని-సమన్వయంతో కూడిన ప్రాప్యత ఉండేలా చూసుకోవడానికి గాను, భారతదేశం, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించబడుతున్న భారతదేశ వాతావరణ మార్పు పరిజ్ఞాన పోర్టల్ వంటి ఇప్పటికే ఉన్న వేదికలను ప్రోత్సహిస్తూనే కొత్త ఆన్లైన్ వేదికలను రూపొందించుకోవడాన్ని కూడా పరిగణించవచ్చు.

ఒక సమగ్రమైన విధాన వ్యూహములో భాగంగా ఈ వేదికలను విద్యార్థులు, విద్యాబోధకులు, పరిశోధకులు మరియు విస్తృత సమాజముతో సహా సంబంధిత హక్కుదారులందరి కొరకు వాతావరణ మార్పు విద్యకై నిస్సహాయ వనరులుగా క్రియాశీలకంగా ప్రోత్సహించాలి. ఈ ఆన్లైన్ వేదికలు విద్యా పాఠ్యాంశ ప్రణాళికతో సమన్వయం చేసుకునే ఆధునీకృత విషయమును నిర్వహించాలి మరియు తరగతి-నిర్దిష్ట మరియు ఇతివృత్త-నిర్దిష్ట వాతావరణ మార్పు సమాచారమును అందించాలి. అవి వాతావరణ మార్పు సమస్యలకు సంబంధించిన బోధనా పద్ధతులను సంకలనం చేయగల స్థావరాలుగా పని చేయాలి మరియు సమాజం లోపున క్రియాత్మక మరియు నిమగ్నాత్మక అభ్యసన వాతావరణాన్ని పెంపొందించాలి. భారతదేశ వైవిధ్యతను పరిగణన లోనికి తీసుకుంటూ, సమాచారాన్ని సందర్భోచితంగా కూడా చేయాలి మరియు ప్రాంతీయ భాషలలో అందుబాటులో ఉంచాలి. ప్రస్తుతమున్న వనరుల సమర్థవంతమును బలోపేతం చేయడం వల్ల నెమ్మది నుండి సరికొత్త పాఠ్యపుస్తకాలు మరియు వాతావరణ మార్పు యొక్క క్రియాత్మక స్వభావం మధ్య ఖాళీని పూరించడానికి సాధ్యమయ్యే మార్గాన్ని ఏర్పరుస్తుంది.

**కుడి వైపున:** కార్టూన్ల ద్వారా వాతావరణ మార్పు గురించి నేర్చుకుంటున్న విద్యార్థులు రచనా స్కూల్, గుజరాత్.






# వాతావరణ మార్పు మరియు విద్యపై యూనిసెఫ్ ఇండియా యొక్క చొరవ కార్యక్రమాలు

unicef for every child

భారతదేశంలో వాతావరణ మార్పు ఒక ముఖ్యమైన సమస్యగా గుర్తించబడటం అనేది నానాటికీ పెరుగుతోంది. వాతావరణ మార్పు అనేది వారి జీవితాలను ప్రభావితం చేస్తుంది కాబట్టి, ప్రత్యేకించి పిల్లలలో దాని పట్ల గుర్తింపు పెరుగుతూనే ఉంది. విద్య అనేది, వాతావరణ సంక్షోభం యొక్క ప్రభావాలను అర్థం చేసుకోవడంలో మరియు పరిష్కరించడంలో ప్రజలకు సహాయపడుతుంది మరియు మార్పుకు వాహకులుగా పని చేయడానికి అవసరమైన పరిజ్ఞానం, నైపుణ్యాలు, విలువలు మరియు వైఖరులతో వారికి సాధికారతనిస్తుంది కాబట్టి, వాతావరణ కార్యాచరణను ప్రోత్సహించడానికి అది చాలా కీలకం. ఇటీవలి గత కాలంలో, వాతావరణ మార్పు మౌలికాంశాలను కొత్త పాఠ్యాంశప్రణాళిక ఫ్రేమ్వర్క్ (NCF) లోనికి సమీకృతపరచవలసిన అవసరం మీద ఆకట్టుకోవడానికి పర్యావరణ విద్యపై జాతీయ దృష్టి సారింపు సమూహం యొక్క సభ్యులతో యూనిసెఫ్ నిమగ్నమయింది. రాష్ట్రాలు తమ నిర్దిష్ట సందర్భాలకు NCF అలవరచుకుంటాయి మరియు పాఠశాలల్లో ఉపయోగించాల్సిన పాఠ్యపుస్తకాల యొక్క స్వంత సంస్కరణలను తయారు చేసుకుంటాయి. రాష్ట్ర ప్రభుత్వాల సహకార సమన్వయముతో యూనిసెఫ్, వాతావరణ మార్పు యొక్క కీలక మౌలికాంశాలను సమీకృతం చేయడానికి ప్రస్తుతం నడుస్తున్న కార్యక్రమాల లోనికి కూడా ప్రవేశిస్తోంది. వీటిలో పాఠశాల భద్రతా కార్యక్రమాలు, పిల్లల మంత్రివర్గాలు, మరియు పాఠశాల స్థాయిలో కిశోరీ మరియు యువత వేదికలు ఇమిడి ఉంటాయి. ప్రస్తుతం నడుస్తున్న ఈ కార్యక్రమాలన్నీ సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు మరియు భాగస్వాముల సమన్వయ సహకారముతో అమలు చేయబడుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వాల మద్దతుతో యూనిసెఫ్ ఇండియా వారిచే అమలు చేయబడిన ముఖ్యమైన కార్యక్రమాలు ఈ దిగువన పొందుపరచబడ్డాయి:

### 1 పాఠశాల భద్రతా కార్యక్రమాలలో వాతావరణ మార్పు యొక్క సమీకృతం

- బీహార్ లో, యూనిసెఫ్ యొక్క సాంకేతిక మద్దతుతో బీహార్ విద్యా పథక మండలి (BEPC), 70,000 పాఠశాలల నుండి 8.4 మిలియన్ పిల్లలను చేరుకొని, కొనసాగుతున్న సమగ్ర పాఠశాల భద్రతా కార్యక్రమ కార్యాచరణలో వాతావరణ మార్పు యొక్క సమీకృత మౌలికాంశాలను సమీకృతపరచింది.
- ఛత్తీస్గఢ్ లో, 45,000 పాఠశాలల్లో 37,000 మంది ఉపాధ్యాయుల మద్దతుతో 5 మిలియన్ల మంది విద్యార్థుల్ని చేరుకునే పాఠశాల భద్రతా కార్యక్రమానికి యూనిసెఫ్ తోడ్పాటును అందించింది.
- జమ్మూ & కాశ్మీర్ లో, వాతావరణ మార్పు యొక్క సమీకృతంతో సుమారు 1,000 పాఠశాలల్లో 30,000 మంది పిల్లలు మరియు 5,000 మంది ఉపాధ్యాయులకు ప్రయోజనం కలిగించే ఒక సమగ్రమైన పాఠశాల భద్రతా కార్యక్రమం నిర్వహించబడింది.
- గుజరాత్ లో, పాఠశాల భద్రత మరియు సురక్షతపై స్వీయ- ఒరవడి కోర్సు యొక్క అభివృద్ధిలో, 33,000 పాఠశాలలను చేరుకుంటూ యూనిసెఫ్ సమగ్ర శిక్ష మరియు GIDM కి మద్దతును అందించింది.

### 2 యుక్తవయస్సు వేదికలు

- ఉత్తరప్రదేశ్ లో, రాష్ట్ర వ్యాప్తంగా 20 జిల్లాల లోని 240 ప్రాథమికోన్నత పాఠశాలలు మరియు కాంపోజిట్ పాఠశాలల నుండి 6,000 మంది పిల్లల భాగస్వామ్యముతో వాతావరణ మార్పుపై బాలబాలికల మహాసదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సు వాతావరణ మార్పుపై వారం రోజుల పాటు జరిగిన ప్రచారోద్యమానికి పరాకాష్టగా ఉండినది.
- 45,000 మీనా మంచ్ వేదికల ద్వారా రాష్ట్ర ప్రభుత్వముచే నడపబడే ప్రాథమికోన్నత పాఠశాలలలోని కిశోరీ వయస్కుల కొరకు వాతావరణ మార్పు ప్రచారోద్యమ న్యాయ సలహాను యూనిసెఫ్ విజయవంతంగా నిర్వహించింది.

### 3 పాఠ్యప్రణాళిక (కరికులమ్)

- కేరళలో పాఠ్యాంశప్రణాళిక సమీక్ష, యూనిసెఫ్ మద్దతుతో రాష్ట్ర సిలబసు లోనికి వాతావరణ మార్పు మరియు విపత్తు యాజమాన్య చర్యల చేరికకు దారితీసింది.
- మహారాష్ట్రలో, 65,000 ప్రాథమిక పాఠశాలలు మరియు 10,000 మంది ఉపాధ్యాయులను కవర్ చేస్తూ తొలి తరగతుల కొరకు యునెస్కో తోడ్పాటుతో రాష్ట్ర ప్రభుత్వముచే వాతావరణ మరియు పర్యావరణ పాఠ ప్రణాళికల సమీకృతం అభివృద్ధి చేయబడింది.

## ముందుకు నడక

- రాష్ట్ర స్థాయిలో వాతావరణ మార్పు చొరవలు మరియు కార్యక్రమాల స్థాయిని పెంపుదల చేయుట
- ప్రాంతీయ భాషలలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల కొరకు వాతావరణ కార్యాచరణపై (డిజిటల్, నాన్-డిజిటల్) అభ్యసనా వనరులు మరియు సామాగ్రిని అభివృద్ధిపరచుట
- వాతావరణ మార్పుపై ఆన్లైన్ తో సహా సమగ్రమైన ఉపాధ్యాయ-శిక్షణా కోర్సులను అభివృద్ధిపరచుట
- కొత్త పాఠ్యాంశ ప్రణాళిక ఫ్రేమ్వర్క్ యందు వాతావరణ మార్పును సమీకృతపరచుట మరియు దానిని అమలు చేయుట
- పాఠశాలలను సతతహరితం చేయడానికి ఫ్రేమ్వర్క్ మరియు సూచికలను అభివృద్ధి చేయుట మరియు ప్రమాణాల రూపకల్పనలో మద్దతు ఇచ్చుట
- పరిశోధనా అధ్యయనాలను నిర్వహించుట మరియు వాతావరణ మార్పు చుట్టూ నిరూపణను ఉత్పన్నం చేయుట

# సిఈఈ

పర్యావరణ విద్యా కేంద్రము (సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్)

భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ క్రింద పర్యావరణ విద్య (EE) మరియు సుస్థిర అభివృద్ధి కొరకు విద్య (ESD) రంగములో పనిచేసే విశిష్టతా కేంద్రముగా పర్యావరణ విద్యా కేంద్రము (సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్) అహమ్మదాబాద్ నెలకొల్పబడింది. సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టము 1860 క్రింద రిజిస్ట్రేషన్ నంబరు GUJ/1043/ అహమ్మదాబాద్ కేంద్రంగా తన రిజిస్టర్డు కార్యాలయము థాల్తేజ్ టెక్రా, అహమ్మదాబాదుగా CEE రిజిస్టర్ చేయబడింది.

ఒక జాతీయ సంస్థగా, దేశ వ్యాప్తంగా పర్యావరణం పట్ల అవగాహనను పెంపొందింపజేయడం CEE యొక్క లక్ష్యముగా ఉంది. CEE వినూత్నమైన కార్యక్రమాలను మరియు విద్యాసంబంధిత సామాగ్రిని అభివృద్ధి చేస్తుంది మరియు ESD రంగములో సామర్థ్య పెంపుదలను వృద్ధి చేస్తుంది. పర్యావరణ అవగాహనా విద్య అనేది సుస్థిరమైన అభివృద్ధి పట్ల కార్యాచరణకు దారి తీసేలా చూసుకోవడానికి ఇది కట్టుబడి ఉంది. సుస్థిరమైన అభివృద్ధిలో విద్య పోషించగల పాత్రను ప్రదర్శించి చూపుతూ మరియు మదింపు
చేసే క్షేత్రీయ ప్రాజెక్టులను ఇది చేపడుతోంది. దాదాపు 200,000 పాఠశాలలకు పైగా తన విస్తృతమైన నెట్వర్క్ తో, ఇది వివిధ సంస్థల భాగస్వామ్యముతో అనేక పాఠశాల కార్యక్రమాలను చేపడుతోంది. భారతదేశంలోని విద్యా వ్యవస్థలో వాతావరణ మార్పు విద్యను జనజీవనస్రవంతిలో
మిళితం చేయడానికి CEE కూడా కీలకమైన పాత్రను పోషిస్తోంది.

సుస్థిరమైన భవిష్యత్తును ఏర్పరచడానికి సహాయపడేందుకు గాను గడచిన 39+ సంవత్సరాలుగా, భారతదేశంలో మరియు వివిధ ఇతర దేశాలలో CEE వివిధ స్థానిక, రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ ఏజెన్సీలు, సంస్థలు మరియు ప్రభుత్వాలతో పని చేసింది. భాషా తర్జుమా వివరణ కార్యక్రమాలు మరియు సదుపాయాలను కల్పించుటలో CEE అటవీ శాఖలు మరియు ఇతరులతో సన్నిహితంగా పని చేస్తోంది. అనేక ఐక్యరాజ్యసమితి సంస్థలు, కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాలు, ఫౌండేషన్లు మరియు కార్పొరేట్లతో సహా CSR నిధుల ద్వారా CEE అనేక బహుళజాతీయ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకొంది, మరియు వాతావరణ మార్పు, గ్రామీణ మరియు పట్టణాభివృద్ధి, వ్యర్థ యాజమా
న్యము, జీవ వైవిధ్యతా పరిరక్షణ, పాఠశాల విద్య, సర్క్యులర్ ఎకానమీ మరియు ఇతర అంశాలలో పనిచేస్తోంది.

ఈ నివేదికను రూపొందించుటలో యూనిసెఫ్ ఇండియా, బ్రిటిష్ కౌన్సిల్ ఇండియా, మరియు మొబియస్ ఫౌండేషన్ వారికి యునెస్కో న్యూ ఢిల్లీ ప్రాంతీయ కార్యాలయం ధన్యవాదాలు తెలియజేయాలనుకుంటోంది.

**వెనుక కవర్ చిత్రం**
మన భూగ్రహాన్ని పరిరక్షించడానికి అంకితమైన విద్యార్థులు
శ్రీమతి. ఎం.ఎ. జాని జీవన్ శాలా, గుజరాత్.



unesco

1 శాన్ మార్టిన్ మార్గ్, చాణక్యపురి,
న్యూ ఢిల్లీ 110 021, ఇండియా
T: +91-11-2611 1873/5 & 2611 1867/9
E: newdelhi@unesco.org
W: https://www.unesco.org/en/fieldoffice/newdelhi